తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 199 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | మంగళవారం 24 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## అల్లు అర్జున్ వ్యవహారంపై రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు!

# పార్టీ నేతలు మాట్లాడకుండా చూడాలని పీసీసీకి సూచన





- ఎవరూ మాట్లాడవద్దంటూ మంత్రులకు, పార్టీ నేతలకు రేవంత్ రెడ్డి ఆదేశాలు
- మీడియా సమావేశాలు,టీవీ చర్చల్లో మాట్లాడకూడదని స్పష్టీకరణ
- నేడు విచారణ నేపథ్యంలో లీగల్ టీంతో అల్లు అర్జున్ భేటీ

**శాసనసభ / హైదరాబాద్ :** సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు, పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అల్లు అర్జున్ వ్యవహారంలో ఎవరూ ఏమీ మాట్లాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు.మీడియా సమావేశాలు, టీవీ చర్చల్లో కూడా అల్లు అర్జున్ వ్యవహారంపై పార్టీకి చెందిన నేతలు ఎవరూ మాట్లాడవద్దన్నారు. ఈ మేరకు పార్టీ నాయకులు మాట్లాడకుండా చూడాలని తెలంగాణ పీసీసీకి సీఎం స్పష్టమైన సూచనలు ఇచ్చారు. **లీగల్ టీంతో భేటీ అయిన అల్లు అర్జున్** అల్లు అర్జున్ తన లీగల్ టీంతో భేటీ అయ్యారు. పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట జరిగిన ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి విచారణ జరిపేందుకు చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్‌కు నోటీసులు జారీ చేశారు. ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ రేపు పోలీసుల విచారణకు సంబంధించి లీగల్ ఒపీనియన్స్ తీసుకుంటున్నారు.

### ఆసుపత్రిలో శ్రీతేజ్ బిల్లులు

## ఎవరు కడుతున్నారు?

### తండ్రి చెప్పిన సమాధానం ఇదే!




- డిసెంబరు 4న సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటన
- రేవతి అనే మహిళ మృతి... ఆమె కుమారుడు శ్రీతేజ్ కు తీవ్రగాయాలు
- ఇప్పటికీ ఆసుపత్రి బెడ్ పైనే ఉన్న బాలుడు
- శ్రీతేజ్ తండ్రిని పలకరించిన మీడియా

**శాసనసభ/ హైదరాబాద్ :** హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ వద్ద డిసెంబరు 4వ తేదీన జరిగిన తొక్కిసలాటలో శ్రీతేజ్ అనే బాలుడు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో శ్రీతేజ్ తల్లి రేవతి మృతి చెందడం అందరినీ కలచివేసింది. 9 ఏళ్ల శ్రీతేజ్ ఇప్పటికీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో, శ్రీతేజ్ తండ్రిని మీడియా పలకరించింది.శ్రీతేజ్ బ్రెయిన్ సెల్స్ డ్యామేజ్ అయ్యాయని ఆయన వెల్లడించారు.

## అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసుల నోటీసులు



- ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసులు
- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో నోటీసులు
- ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై బయట ఉన్న అల్లు అర్జున్

4

### అల్లు అర్జున్ మామకు ఫోన్ చేశా...

## కూర్చొని మాట్లాడదామని చెప్పాను

- గాంధీ భవన్‌కు వచ్చిన అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి
- దీపాదాస్ మున్షీని కలిసి వెళ్లిన చంద్రశేఖర్ రెడ్డి
- విషయం తెలిసి ఫోన్ చేసిన టీపీసీసీ చీఫ్

**శాసనసభ/ హైదరాబాద్ :** సినీ నటుడు అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డికి తాను ఫోన్ చేశానని, ఒకట్రెండు రోజుల్లో కూర్చొని మాట్లాడదామని చెప్పానని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. అల్లు అర్జున్ మామ కాంగ్రెస్ నేత అని, ఆయన తనకు మంచి స్నేహితుడు అన్నారు.గాంధీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీని చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీడబ్ల్యూసీ సభ్యుడు కొప్పుల రాజు, దీపాదాస్ మున్షీ ఉన్నారనే సమాచారం



తో ఆయన గాంధీ భవన్‌కు వెళ్లారు. చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వెళ్లిన సమయంలో మహేశ్ కుమార్ గౌడ్ మీడియా సమావేశంలో ఉన్నారు. దీంతో దీపాదాస్ మున్షీని కలిసి వెళ్లిపోయారు.

మిగతా »»4లో

### సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన..

## బాధిత కుటుంబానికి మైత్రీ మూవీస్ రూ.50లక్షలు

**శాసనసభ / హైదరాబాద్ :** సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబానికి 'పుష్ప' చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఆర్థికసాయం అందించింది.మైత్రీ మూవీస్ సంస్థ నిర్మాత నవీన్ సోమవారం రూ.50లక్షల చెక్కును మృతురాలి కుటుంబానికి అందించారు. తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రేవతి భర్తను పరామర్శించి చెక్కును అందించారు.



'తొక్కిసలాట ఘటనలో రేవతి చనిపోవడం చాలా బాధాకరం.వారి కుటుంబానికి తీరనిలోటు. ప్రస్తుతం బాబు శ్రీతేజ్ కోలుకుంటున్నాడు. బాధిత కుటుంబానికి మా వంతు సాయం చేయడానికి ఇక్కడకు వచ్చాం. వారి కుటుంబానికి ఎప్పటికీ అండగా నిలబడతాం' అని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్‌లు తెలిపారు.

## తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది



- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడిన శ్రీతేజ్
- శ్రీతేజ్ కోలుకోవడానికి చాలా సమయం పట్టేలా ఉందన్న మంత్రి
- సంధ్య ఘటనను రాజకీయం చేయడం సరికాదని వ్యాఖ్య
- అల్లు అర్జున్ ఇంటిపై జేఏసీ నేతల దాడిని ఖండించిన మంత్రి


**శాసనసభ/ హైదరాబాద్ :** సంధ్య థియేటర్ తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉందని, కోలుకోవడానికి చాలా సమయం పట్టేలా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

మిగతా »»4లో

### అల్లు అర్జున్ ఇంటిపై దాడి ఘటనలో

## నలుగురు కొడంగల్ వాసులు

**శాసనసభ / హైదరాబాద్ :** సినీనటుడు అల్లు అర్జున్ ఇంటిపై దాడిని భాజపా ఎంపీ డీకే అరుణ ఖండించారు. దాడి ఘటనలో నలుగురు కొడంగల్ వాసులున్నారని ఆమె ఆరోపించారు.జైలు నుంచి విడుదలైన లగచర్ల రైతులను డీకే అరుణ పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. అల్లు అర్జున్ ఇంటిపై దాడి ఘటన నిందితుల్లో ఒకరు కాంగ్రెస్ జడ్పీటీసీగా పోటీ చేశారని.. ఆ పార్టీ నేతలే ఈ దాడి చేయించారనే అనుమానం కలుగుతోందన్నారు.



## ప్రశ్నిస్తే చాలు రేవంత్ రెడ్డి పగబడుతున్నారు



- రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు అన్యాయం చేశాడని విమర్శ
- కాంగ్రెస్ ఏడాది పాలనలో క్రైమ్ రేటు 41 శాతం పెరిగిందన్న హరీశ్ రావు
- కొత్త పథకాలు ఇవ్వలేదు.,. ఉన్న పథకాలు కూడా బంద్ చేశారని ఆగ్రహం

**శాసనసభ/ హైదరాబాద్ :** ప్రభుత్వాన్ని ఎవరైనా అడిగినా... ప్రశ్నించినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగబడుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు, అన్ని మతాలకు అన్యాయం చేశాడని విమర్శించారు. కేసీఆర్ ఉండగా క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహించామన్నారు.

మిగతా »»4లో

## అందుకే అల్లు అర్జున్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారు

- రేవంత్ రెడ్డి ప్రతికార పాలనకు తెరలేపారంటూ కవిత ఫైర్
- ప్రజల కోసం కాకుండా కొందరి కోసం ప్రభుత్వాన్ని నడుపుతున్నారని విమర్శ
- రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కలిసే పని చేస్తున్నాయని ఆరోపణ

మిగతా »»4లో



# రైతుల అభ్యున్నతికి కృషి

## కూరగాయల కమిటీ ప్రధాన కార్యదర్శిగా కాయితి యాదగిరి రెడ్డి ఎంపిక



**యాచారం శాసన సభ న్యూస్ ( డిసెంబర్ 23):.** మండల పరిధిలో మాల్ మార్కెట్ లో కూరగాయల, వ్యాపారస్తులు సంఘం ప్రధాన కార్యదర్శిగా కాయితి యాదగిరి రెడ్డి ఎంపిక చేశారు. సోమవారం ఆయనకు నియామాక పత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... యాచారం, నల్లగొండ జిల్లాల రైతులు పండించే కాయగూరలు, ఆకుకూరలు, పండ్లు రకరకాలుగా మాల్ మార్కెట్ కు అమ్ముకోవడానికి, వందలాది మంది రైతులు వస్తుంటారు. మార్కెట్ లో రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సుమారు 30 సంవత్సరాల నుండి మాల్ మార్కెట్ లో రైతుల పక్షాన నిలబడి ఉన్నాను. భవిష్యత్తులో కూడా వారు తీసుకొచ్చిన కూరగాయలను మంచి ధర కల్పించేటట్లు నా వంతు సహకరిస్తానని అన్నారు. నాపై వ్యవసాయ మార్కెట్ కమిటీ బాధ్యతలు అప్పజెప్పినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

## యుటిఎఫ్ మండల అధ్యక్షుడు పిరాటి అంజయ్య



**యాచారం శాసన సభ న్యూస్ ( డిసెంబర్ 23):.** తెలంగాణ యుటిఎఫ్ రాష్ట్ర ఆరవ మహాసభలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ మండల అధ్యక్షుడు పిరాటి అంజయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండల విద్యాధికారి కార్యాలయం ముందు వాల్ పోస్టర్ విడుదల చేశారు. నల్లగొండలో జరిగే మహాసభలో ఉపాధ్యాయుల సమస్యలపై సమీక్ష చేయనున్నారు. ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను అమలు చేయాలని, పి ఆర్ సి నివేదికను తెప్పించుకొని, పెండింగ్ లో ఉన్న నాలుగు కరువు బాధ్యతలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్షణ ఉద్యోగులు, కేజీబీవీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెను ప్రభుత్వంతో చర్చించి వారి సమస్యల కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ధనరాజ్, లక్ష్మయ్య, యాచారం ప్రధానోపాధ్యాయులు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడి ఆచకి లభ్యం

## - బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన ఇబ్రహీంపట్నం పోలీసులు.




**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 23 :** ఇబ్రహీంపట్నం మండలం కప్పాడు గ్రామానికి చెందిన చేతాళ్ల సాయి తండ్రి వెంకటేష్ తండ్రి వయసు 16 తేదీ 14.08 2024 సాయంత్రం నాలుగు గంటలకు తన ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా వ వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఎంత వెతికినా అతని ఆచూకీ లభించకపోవడంతో తండ్రి చేతల్ల వెంకటేష్ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.అయితే సాయికి మతిస్థిమితం సరిగా లేదని తెలుసుకొన్న ఇబ్రహీంపట్నం పోలీసులు చేతాళ్ల సాయిని గుర్తించి వెతికి అతన్ని కర్ణాటక బాడర్లో పట్టుకొని వాళ్ల తల్లిదండ్రులకు సోమవారం నాడు అప్పగించిన ఇబ్రహీంపట్నం పోలీసులు.

# తెగుళ్ల ధన్వితకు మెడల్, ప్రశంసా పత్రం అందజేసిన కలెక్టర్ త్రిపాఠి



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 23 :** చింతపల్లి మండలం వర్కాల గ్రామానికి చెందిన చిన్నారి తిగుళ్ళ ధన్విత తండ్రి శివ. చిన్నారి గతంలో వరల్డ్ రికార్డు అప్ నోబుల్ బుక్ అవార్డు అందుకుంది. కావున సోమవారం నాడు నల్గొండ జిల్లా కలెక్టర్ చేతుల మీదగా చిన్నారికి ప్రశంస పత్రం, మెడల్ (పతకం) అందజేశారు. ఈసందర్భంగా చిన్నారి కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేసారు. పాపను తల్లి దండ్రులను, గ్రామ మాజి సర్పంచ్ వింజమూరి రవి ప్రజలు అభినందించారు.

# ప్రజావాణి అర్జీలకు సత్వర న్యాయం





**- ప్రజావాణికి (92 ) ఫిర్యాదులు.**

**- జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి.**

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 23 :** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (92)ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ -57, పిడి హౌసింగ్ -19,డీపీఓ-07,లోకల్ బాడీస్-03,ఎంపీడీఓ -01, శేరిలింగంపల్లి మున్సిపాలిటీ-01, ఏడి సర్వే ల్యాండ్-02, ఎంప్లాయ్మెంట్ -01, వైద్యఆరోగ్య శాఖ -01,మొత్తం 92 దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవశాస్త్రం ప్రతిభ పాటవ పరీక్ష

## 27న గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

## విద్యార్థులు తన ప్రతిభను నిరూపించుకోవాలి

## ప్రధానోపాధ్యాయులు నరసింహ





**యాచారం శాసన సభ న్యూస్ ( డిసెంబర్ 23):** మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు, మండల స్థాయి ప్రతిభ కనపరిచే పాట పరీక్ష నిర్వహించారు. సోమవారం యాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహ ప్రశ్న పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ స్థానంలో డి పావని ఎం జి బి టి, ద్వితీయ స్థానంలో యశాస్విని , ఉస్నీ లబీభా, నికిత (టీ జి ఎం ఎస్ గునుగల్ ) తెలుగు మీడియం విభాగములో వైష్ణవి, ద్వితీయ స్థానంలో అనిల్ కుమార్, జడ్.పి. హెచ్.ఎస్ గునుగల్,ఇంగ్లీష్ మీడియం విభాగంలో మొదటి స్థానంలో ఝూన్సీ, ద్వితీయ స్థానంలో సాయి ప్రణీత్ (జడ్.పి.హెచ్.ఎస్ యాచారం), పోటీ పరీక్షల్లో ఈ విద్యార్థులు గెలుపొందినట్లు జీవశాస్త్రం ఫోరం మండల కన్వీనర్ సీతారాం తెలిపారు. ఈనెల 27న జిల్లా స్థాయిలో జడ్పీహెచ్ఎస్ సాహెబ్ నగర్ లో నిర్వహించిన పోటీ పరీక్షల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, విజయ రాణి, పుష్ప, లక్ పతి, సాహితి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీ సభ్యుల ప్రలోభాలకు లోంగి

## లబ్దిదారులు మోసపోవద్దు - మాదగోని నరేందర్ గౌడ్



**చండూర్ డిసెంబర్ 23 (శాసనసభ న్యూస్) :** తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రామ సభల ద్వారనే ఇందిరమ్మ ఇళ్ళ ఎంపిక జరుగుతుందని, లబ్ధిదారులను ఎంపిక చేసే అధికారం ఇందిరమ్మ కమిటీలకు లేదని, లబ్ధిదారులు ఇందిరమ్మ కమిటీ సభ్యుల ప్రలోభాలకు లొంగి మోసపోవద్దని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ కోరారు.యావత్ తెలంగాణ రాష్ట్రం మొత్తంలో గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు డబుల్ బెడ్ రూం ఇళ్ళ లేదా ఇందిరమ్మ ఇళ్లకు ఎంపిక చేసేది మేమని అమాయక పేద ప్రజలను మభ్యపెట్టి, మాములు వసులు చేసే పర్వం జరిగే అవకాశం ఉంది. నిజానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారుల ఎంపిక చేసే అధికారం ఏ మాత్రం ఇందిరమ్మ కమీటిలకు లేదు. ఈ కమీటిలకు ఏలాంటి చట్టబద్దత లేదు. ఇందిరమ్మ కమీటిలపై బిజెపి శాసనసభపక్ష నేత మహేశ్వర్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సందర్భంగా తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ కోరగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు కు చెప్పిన మాటలు.... ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ఏలాంటి అధికారాలు ఇవ్వలేదని చెప్పటం జరిగింది. దినిపై తెలంగాణ హైకోర్టు తీర్పును వెలువరిస్తూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారులను, గ్రామ సభలు నిర్వహించి గ్రామ సభల ద్వారనే లబ్ది దారులను ఎంపిక చేయాలని తీర్పు చెప్పటం జరిగింది. యావత్ తెలంగాణ ప్రజలు, అన్ని అర్హతలు ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యుల మాటలు నమ్మి అర్థికంగా నష్ట పోవద్దు, మోసపోవద్దు అని మనవి. అన్ని అర్హతలు ఉన్న ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో అవకతోకలకు జరిగితే మీ పక్షాన పోరాటం చేయటానికి ఎల్లవేళలా భారతీయ జనతా పార్టీ ఉంటుందని మాదగోని నరేందర్ గౌడ్ తెలిపారు.

# నిమ్స్ రైతులకు తగిన పహారం అందించాలి

## - జిల్లా కలెక్టర్ కు కోర్ట్ ఆర్డర్ కాపీ అందించిన ఎంపీ సురేష్ కుమార్ షట్కార్.






**జహీరాబాద్, (ఝరాసంగం) శాసనసభ న్యూస్ డిసెంబర్ 23 :** సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్,నిమ్స్ పరిహక ప్రాంతం రైతులతో కలిసి సోమవారం నాడు నిమ్స్ భూములు కోల్పోతున్న రైతులతో కలసిఅధికంగా సహాయం అందించాలని కోర్ట్ ఆర్డర్ కాపీ కలెక్టర్ వల్లూరు క్రాంతికి అందించడంజరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావు పటేల్, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు రషీద్, శ్రీనివాస్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల భూములలో అక్రమంగా రేకుల షెడ్డు



**చండూర్ డిసెంబర్ 23 (శాసనసభ న్యూస్) :** చండూర్ మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలో 2007 సంవత్సరంలో ప్రభుత్వము బంగారిగడ్డ శివారు సర్వే నెంబర్. 24 గల భూమిని ఖరీదు చేసి ఇల్లు లేని నిరు పేదలకు పట్టాలు పంపిణి చేశారు. ఈ భూమిలో కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా, అక్రమంగా రేకుల షెడ్ రూపంలో చర్చి నిర్మాణం చేసి చుట్టుపక్కల ఉన్న ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు, నిరుపేదలకు మాయమాటలు చెప్పి మత మార్పిడికి ప్రోత్సహిస్తున్నారు. సదరు వ్యక్తులకు బంగారిగడ్డ గ్రామానికి ఎటువంటి సంబంధంలేదని గ్రామస్తులు తెలిపారు. సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చండూరు రెవెన్యూ డివిజనల్ అధికారికి, తహశీల్దార్ కు వినతిపత్రాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, స్థానిక బీజేపీ నాయకులు, కోమటి వీరేశం, ముదిగొండ ఆంజనేయులు, నకిరేకంటి లింగస్వామి, పిన్నింటి నరేందర్ రెడ్డి, భూతరాజు శ్రీహరి, మాదగోని నాగార్జున,భూతరాజు స్వామి, నలపరాజు యాదగిరి, పేర్ల గణేష్, నలపరాజు సత్తయ్య, ఇరిగి శివ, నిమ్మల వెంకన్న, పల్లె వెంకటేశం, జక్కలి మల్లయ్య, ఇడికూడా మోహన్, బోయపల్లి సాయికుమార్, జక్కలి సందీప్, శరత్, సాయి, గణేష్ లోకేష్, ఉదయ్,శివ, వినయ్, నవీన్, కొండల్, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డికి ఘనంగా సన్మానం

## - మర్యాదగా పూర్వకంగా కలసిన చర్ల పటేల్ గూడెం యాదవ సంఘం నాయకులు.



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 23 :** ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా వ్యవసాయ మార్కెట్ సమావేశ మందిరంలో కలిసి శాలువాతో సన్మానించి మిఠాయిలు తినిపించిన చర్ల పటేల్ గూడ గ్రామ మాజీ సర్పంచ్ కాలే గణేష్.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి మాట్లాడుతూ అన్నదాతల సాగుకు అవసరమైన వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని, పంట కొలుగోలు కేంద్రాలలో సౌకర్యాల కల్పనకు మార్కెట్ కమిటీ ఆదాయ పెంపునకు డైరెక్టర్లు రైతుల సహకారంతో కృషి చేస్తానని ఆయన అన్నారు. సన్మానించిన వారిలో యాదవ సంఘం సోదరులు పెద్దకుర్మ ఐలయ్య , భరత్ కుమార్ రెడ్డి, పట్నం శ్రీశైలం,కంబాలపల్లి రాజు,పట్నం శివమణి,నుబ్బుర్ మల్లేష్, అష్ణబాయ్, తదితరులు. పాల్గొన్నారు.

# 60 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 23 :** చింతపల్లి మండలం లోని వింజమూరు తండాలో నాటుసారా తయారీ స్థావరాలపై సోమవారం నాడు దాడులు నిర్వహించి (60) లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగిందని ఎక్స్రైజ్ సి.ఐ సైదులు తెలపారు. ఈదాడులలో నాంపల్లి ఎక్సైజ్ సిబ్బంది నాగరాజు, అశోక్ కుమార్, జానీ, నాగేశ్వర్ రావు జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు క్వాష్ పిటిషన్లు

**- మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ భూపాలపల్లి కోర్టులో పిటిషన్**

**- కేసీఆర్, హరీశ్ రావులకు నోటీసులు జారీ చేసిన కోర్టు**

**- ఈ నోటీసులు కొట్టివేయాలని కోరుతూ క్వాష్ పిటిషన్లు**



**శాసనసభ / హైదరాబాద్ :** మేడిగడ్డ నిర్మాణానికి సంబంధించిన కేసులో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ గతంలో భూపాలపల్లి కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలైంది.దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గత జులై 10న కేసీఆర్, హరీశ్ రావులకు నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందన్న అంశంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని వారు తాజాగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు.

శాసనసభ
మంగళవారం 24 డిసెంబర్ - 2024

## అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి... సిపిఎం పార్టీ పంతంగి గ్రామ శాఖ



**చండూర్ డిసెంబర్ 23 (శాసనసభ న్యూస్) :** ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పంతంగి గ్రామంలో గత నాలుగు రోజుల నుండి సర్వే నిర్వహిస్తున్నటువంటి గ్రామ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లుకి సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న అధికారుల దగ్గరికి వెళ్లి పార్టీలకు అతీతంగా అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, మండల కమిటీ సభ్యుడు బోయ యాదయ్య, గ్రామ శాఖ కార్యదర్శి రత్నం శ్రీకాంత్, సబ్ శాఖ కార్యదర్శి నేరడి మహేష్, మహిళా శాఖ కార్యదర్శి రోడ్డ సోని, గ్రామ కమిటీ సభ్యులు బోయ మధు, మీసాల లింగయ్య, నక్క లింగస్వామి, సిద్ధగొని శ్రీకాంత్, సభ్యులు బోయ సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులుగా తయారు చేస్తాం..
## ఇదే ప్రజాప్రభుత్వం లక్ష్యం



**శాసనసభ / హైదరాబాద్ :** ప్రతి మహిళను మహాలక్ష్మిగా గౌరవిస్తామని.. వారిని కోటీశ్వరులుగా తయారు చేస్తామని.. ఇదే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున శిల్పారామం దగ్గర డ్వాక్రా మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఏర్పాటు చేసిన మహిళా శక్తి బజారును ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించామన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ దస్పల్లా హోటల్‌లో జరిగిన అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా 31వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు.ఈ ఏడాది డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు రూ. 20 వేల కోట్ల రుణాలు వడ్డీ లేకుండా ఇప్పించి వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో వడ్డీ లేకుండా లక్ష కోట్ల రూపాయల రుణాలను మహిళలకు ఇచ్చి కోటీశ్వరులుగా తయారు చేస్తామన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన స్థలాన్ని ప్రభుత్వం మహిళలకు ఇస్తుందన్నారు. పెట్టుబడికి బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పిస్తుందని వెల్లడించారు. అంబానీ, అదానీలనే కాకుండా సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటులో ప్రజా ప్రభుత్వం మహిళలను భాగస్వామ్యం చేసిందన్నారు.మహిళలు సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వమే బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తుందని డిప్యూటీ సీఎ తెలిపారు. వారు ఉత్పత్తి చేసిన విద్యుత్తును గ్రిడ్జ్ ద్వారా కొనుగోలు చేసి వారికి ప్రతి నెల బిల్లులను చెల్లిస్తుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతున్న తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు కోటి మందికి పైగా మహిళలు ఆర్టీసీ బస్సులు ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో మహిళల ఆలోచనలో మార్పు వచ్చిందని.. ప్రపంచంలో ఉండే అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆలోచిస్తున్నారన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు పరిశీలించారు. అదే విధంగా బెస్ట్ ఆఫ్ ద బెస్ట్ అవార్డులను మహిళలకు అందజేశారు.

## ఈ నెల 30న తెలంగాణ కేబినెట్ భేటీ



**శాసనసభ /హైదరాబాద్ :** ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ కేబినెట్ భేటీ కీలక అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది.రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ విధి విధానాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. భూమిలేని నిరుపేదలకు నగదు బదిలీ, యాదగిరిగుట్ట బోర్డు ఏర్పాటుపై చర్చ జరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా మంది రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. మరోవైపు రైతుభరోసా కోసం కూడా రైతులు ఎదురుచూస్తున్నారు. సంక్రాంతి తర్వా రైతు భరోసా ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా

## 108 అబులెన్స్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 23 :** చింతపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 108 అబులెన్స్ వాహన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,108 అబులెన్స్ వాహనాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం ఎమ్మెల్యేను వైద్య అధికారులు శాలువాతో సత్కరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆసుపత్రులకు చేర్చేందుకు 108 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తం గా అత్యవసర సేవలందించేందుకు కొత్త 108 వాహనాలను విడుదల చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,వైస్ ఎంపీపీ యాది గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,జిల్లా అధికార ప్రతినిధి ముచర్ల యాదగిరి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



శ్రీనివాస్ యాదవ్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్,పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,మాజీ ఎంపీటీసీలు వెంకట్ నర్సింహ్మా రెడ్డి,కాసారపు శ్రీను,నర్సింహ్మా,మాజి కో ఆప్షన్ సభ్యులు రియాజ్ పాషా,జహంగీర్,మాజి సర్పంచ్ జితేందర్ రెడ్డి,గుండ్ల పల్లి నర్సింహ్మా రెడ్డి, పుల్సింగ్,పురుషోత్తం రెడ్డి,రాములు,కోశాధికారి కొండల్ యాదవ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్,కట్ట మహేష్ ,దాసరి రాజు,భైకం రాములు,మెండ వెంకటయ్య,శేఖర్, గోవింద్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్
## 137వ జన్మదిన వేడుకలు










**చండూర్ డిసెంబర్ 23 (శాసనసభ న్యూస్):** గట్టుపాల్ కేంద్రంలోని కాలురాం ఘుర్కా విద్యాదాయిని విద్యాలయం పాఠశాల లో శ్రీనివాస్ రామానుజన్ 137వ పుట్టిన రోజు ఘనంగా నిర్వహించారు. రామాను జన్ పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలలో గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్,శ్రవణ్, సుధాకర్, విజయలక్ష్మి గణితం శాస్త్రం కు సంబంధించిన గణిత ప్రయోగశాల, క్విజ్ పోటీలు,పలు కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ 22 డిసెంబర్ 1887 సంవత్సరంలో తమిళనాడు ఉత్తర ఆర్కాట్ జిల్లా ఈరోడ్ లో నిరుపేద కుటుంబంలో జన్మించారు. రామానుజన్ కుంభకోణం గవర్నమెంట్ కాలేజ్ లో చేరి గణితం మీదే శ్రద్ధ చూపి మిగిలిన సబ్జెక్టులపై దృష్టి పెట్టకపోవడం తో ఎఫ్.ఎ. పరీక్ష తప్పారు. ఆ తరువాత మద్రాసులోని పచ్చయ్యప కాలేజ్ లో చేరారు. ఆయన గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ బిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశారు. రామానుజన్ కనుగొన్న సూత్రాలు అపూర్వమైనవి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమా న్యం,ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ హాస్టల్ నుండి తప్పిపోయిన ముగ్గురు విద్యార్థులు

- వారం రోజులు దాటినా దొరకని విద్యార్థుల ఆచూకీ.
- విద్యార్థుల తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 23 :** గత వారం రోజుల్లో ఇబ్రహీంపట్నం గురునానక్ ఇంజనీరింగ్ కాలేజీలో హాస్టల్‌లో ఉండి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు అందులో ఒకరు విద్యార్థి, ఇద్దరు విద్యార్థినులు.ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా మోమిన్పేట్ మండలం రామ్నాథ్ గూడ గ్రామానికి చెందిన కొత్త గాడి విష్ణు 17ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు 14వ తేదీ సాయంత్రం నాలుగు గంటల సమయంలో హాస్టల్ నుండి వెళ్లిపోయి అదృశ్యమయ్యాడు. తల్లిదండ్రులు ఎంత వెతికినా దొరకకపోగా స్థానిక ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.అదేవిధంగా హాస్టల్లో ఉండి గురునానక్ కాలేజీలో సిఎస్ఇ మొదటి సంవత్సరం చదువుతున్న 17 సంవత్సరాల వయసున్న విద్యార్థిని 17వ తేదీ సాయంత్రం నాలుగు గంటల సమయంలో కాలేజీ అయిపోయిన తర్వాత హాస్టల్ కు రాలేదని, కాలేజీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సర్దార్, దినేష్ సింగ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా 20వ తేదీ రోజు రాత్రి 10 గంటల సమయంలో వేరొక అమ్మాయి




కనిపించడం లేదని హాస్టల్ వార్డెన్ అమ్మాయి తల్లిదండ్రులకు ఫోన్ చేయగా వచ్చి ఎంత వెతికినా ఆచూకీ లభించలేదని, ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ వచ్చిందని అమ్మాయి తల్లి కృష్ణవేణి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసులు నమోదు చేసుకొని ఈ ముగ్గురి కోసం దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపారు.

## చెరువుల ఆక్రమణలపై ఫిర్యాదు.. రంగంలోకి రంగనాథ్



**శాసనసభ / హైదరాబాద్ :** నగరంలోని పలు చెరువులను హైడ్రా కమీషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువుల ఆక్రమణలపై ఫిర్యాదుల రావడంతో రంగనాథ్ తనిఖీలు చేపట్టారు. నానక్‌రామ్ గూడకు చేరువలో ఉన్న తౌతానికుంట, భగీరథమ్మ చెరువు, నార్సింగ్‌లోని నెక్నాంపూర్ చెరువుల ఆక్రమణలపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.తౌతాని కుంట, భగీరథమ్మ చెరువుల ఆక్రమణలతో పాటు.. ఆయా చెరువల్లోకి వరద నీరు చేరకుండా కాలువలను మల్లించడం.. మూసివేయడంపై రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ ఎంసీ, హెచ్‌ఎండీఏ అధికారులతో క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించాలని హైడ్రా అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.చెరువులలో మట్టిపోయడంతో పాటు ఆఖరికి వరద కాలువలను కూడా కనిపించకుండా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ఖాళీ స్థలంలో వర్షపు నీరు వెళ్లే రహదారులు మూసుకుపోవడంతో తమ అపార్టుమెంట్‌లోకి వరద నీరు వచ్చి చేరుతోందని స్థానికులు ఆరోపించారు. నానక్ రామ్ గూడ ప్రధాన రహదారికి ఎగువున ఉన్న తౌతాని కుంట చెరువు నీరు.. దిగువవైపు ఉన్న భగీరథమ్మ చెరువుకు వెళ్లే కాలువ లింకు తెగిందని స్థానికులు తెలిపారు.వరదనీటి కాలువలను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు, దుకాణాలను తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. చెరువులకు ఆనుకుని ఉన్న స్థలాలు తమవంటూ పలువురు కమిషనర్‌ను కలువగా.. పూర్తి వివరాలను హైడ్రాకు సమర్పిస్తే క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని హైడ్రా కమిషనర్ చెప్పారు. ఇదిలా ఉంటే.. నార్సింగ్ దగ్గర మూసి నది పరీవాహక ప్రాంతాన్ని రంగనాథ్ పరిశీలించారు. కొన్ని నిర్మాణ సంస్థలు మూసి నదిలోకి పోసిన మట్టిని తొలగించాలని ఆదేశించారు. బఫర్ జోన్‌లో మట్టి పోస్తే ఆయా సంస్థలపై చర్యలుంటాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు.

## బీఆర్ఎస్ నేతలు లేఖలతో కొత్త నాటకాలకు తెర తీస్తున్నారు.. మంత్రి మండిపాటు



**శాసనసభ / హైదరాబాద్:** బీఆర్ఎస్ నేతలు లేఖలతో కొత్త నాటకాలకు తెర తీస్తున్నారని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా రైతు సంక్షేమానికి ప్రత్యక్షంగా బడ్జెట్‌లో 35 శాతం ప్రకటించి ఖర్చు చేసినందుకా ఈ ప్రభుత్వాన్ని మీరు నిలదీయమనేదంటూ బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. రైతుబంధు పథకంలో 2019-20 సంవత్సరంలో రెండు పంటకాలాలలో మీరు పూర్తిగా డబ్బులు చెల్లించని మాట వాస్తవం కాదా అంటూ ప్రశ్నలు గుప్పించారు. 2023 యాసంగి రైతుబంధు 7600 కోట్లు ఎగ్గొట్టిన మాట వాస్తవం కాదా అంటూ మంత్రి తుమ్మల పేర్కొన్నారు.రైతుబంధు పేరు చెప్పి అన్ని పథకాలకు వ్యవసాయ యాంత్రీకరణ, పంటల బీమా, డ్రిప్ ఇరిగేషన్ వంటి మరెన్నో పథకాలను అటకెక్కించారని మంత్రి మండిపడ్డారు. రాష్ట్ర వాటా విడుదల చేయకుండా కేంద్ర ప్రభుత్వ పథకాలైన రాష్ట్ర కృషి వికాస్ యోజన, జాతీయ ఆహార భద్రత మిషన్, నిధులు కూడా దాదాపు రూ.3005 కోట్లు రాకుండా చేసి తెలంగాణ రైతుల సంక్షోబానికి కారణమైన వారే.. ప్రభుత్వాన్ని నిలదీయమని చెప్తున్నారని ఆక్షేపించారు. పచ్చిరొట్ట విత్తనాల సబ్సిడీ కూడా చెల్లించక చేతులెత్తేస్తే, ఈ ప్రభుత్వం గత బకాయిలు చెల్లించి, వాటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకున్న ఈ ప్రభుత్వానికా మీరు నిలదీయమని చెప్పేదంటూ ప్రశ్నలు గుప్పించారు. మీరు చేసిన రుణమాఫీ 2014, 2018పై రైతుల వద్దకు వెళ్ళి అడగగలరా?.. అసలు ఆ పథకాలు రుణమాఫీ అని పెట్టడం కంటే వడ్డీ మాఫీ అంటే బాగుండేదేమో అంటూ ఎద్దేవా చేశారు. 2018 రుణమాఫీలో 20 లక్షల మందికి రుణమాఫీ ఎగ్గొట్టిన మాట వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు.వారి పదవి కాలంలో పంట నష్టం సంభవించినపుడు నష్ట పరిహారం సంగతి అటుంచి, కనీసం రైతులను పరామర్శించని వారు ఇప్పుడు ప్రభుత్వాన్ని వేలెత్తి చూపిస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన పది నెలలలోనే రెండు విడతలు, నెల రోజుల్లోనే పంట నష్ట పరిహారం చెల్లించిన ఈ ప్రభుత్వాన్నా మీరు వేలెత్తి చూపెట్టేదంటూ అడిగారు. పంట నష్టపరిహారం కోసం రైతులు హైకోర్టు గడప ఎక్కించాల్సిన పరిస్థితి సృష్టించింది మీరు కాదా అంటూ బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు.

## మోహన్ బాబుకు హైకోర్టు షాక్




**శాసనసభ / హైదరాబాద్:** తెలంగాణ హైకోర్టులో మోహన్ బాబుకు మరోసారి చుక్కెదురు అయింది. మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ ని తెలంగాణ హైకోర్టు కొట్టేసింది.. రిపోర్టర్‌పై దాడి కేసులో ఇప్పటికే మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసులు నమోదు చేశారు పహాడీ షరీఫ్ పోలీసులు..ఇప్పుడు తాజాగా మోహన్‌బాబుపై కేసు రాచకొండ పోలీసులు నమోదు చేశారు. మోహన్‌బాబు హైకోర్టులో దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ ముగియగా.. తీర్పును నేటికి వాయిదా వేసింది హైకోర్టు. ఈ క్రమంలోనే మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ ని తెలంగాణ హైకోర్టు కొట్టేసింది.ఇక మరోవైపు.. చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలం ఎ.రంగంపేట సమీపంలోని శ్రీవిద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్ద కూడా మీడియాపై దాడి జరిగిన విషయం విదితమే.. అయితే, ఈ కేసులో మంచు మోహన్‌బాబు పీఆర్వో, బౌన్సర్లుకు ఊరట దక్కింది.. మోహన్ బాబు పీఆర్వో సతీష్‌తో పాటు ఏడుగురికి స్టేషన్ బెయిల్ మంజూరు చేశారు పోలీసులు. ఈ నెల 9వ తేదీన మోహన్‌బాబు యూనివర్సిటీ ఎదుట న్యూస్ కవరేజ్‌కు వెళ్లిన జర్నలిస్టుల పై దాడి జరగగా.. జర్నలిస్టుల ఫిర్యాదుతో పీఆర్వో సతీష్ తో పాటు మరి కొందరి పై కేసు నమోదు చేశారు పోలీసులు.. ఇప్పుడు వారికి ఊరట కలిగిస్తూ స్టేషన్ బెయిల్ మంజూరు చేశారు..

# సీఎం రేవంత్ నిర్ణయం థియేటర్స్‌కు ప్రాణం పోసినట్టయ్యింది!



శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఇక స్పెషల్ సినిమా షోస్‌కు అనుమతి ఇవ్వమని, టికెట్ రేట్స్‌ను కూడా పెంచబోమని ఇటీవల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోషియేషన్ సోమవారం పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది.
ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ చైర్మన్ విజేందర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఎగ్జిబిటర్స్ సెక్టార్ చైర్మన్ టి.ఎస్.రామ్ ప్రసాద్, తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ సెక్రటరీ బాల గోవింద్ రాజ్, ఒంగోలు ఎగ్జిబిటర్ గోరంట్ల వీరినాయుడు, తెలంగాణ ఫిల్మ్ చాంబర్, ఈసీ మెంబర్, డిస్ట్రిబ్యూటర్ సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా%
తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ చైర్మన్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ "సినిమా టికెట్ ధరలను పెంచటం వలన ప్రేక్షకులకు కన్‌ఫ్యూజన్ క్రియేట్ అవుతుంది. ఎందుకంటే సాధారణ సినిమాలకు కూడా పెరిగిన టికెట్ ధరలనే వసూలు చేస్తున్నారని వారు భావిస్తున్నట్లు మాకు తెలిసింది. ఒక్కో సినిమాకు ఒక్కో రేటు పెట్టటం వలన ప్రేక్షకులు ఇబ్బంది పడుతున్నారు. తొలి మూడు నాలుగు రోజుల్లో మధ్య తరగతివాళ్లు, స్టూడెంట్స్, చిన్న చిన్న పనులు చేసుకునే అభిమానులు సినిమాలను ఎక్కువగా చూస్తుంటారు. అలాంటి వాళ్ల దగ్గర నుంచి ఎక్కువ టికెట్ రేట్స్‌ను వసూలు చేయటం అనేది బాధాకరం. ఇటీవల మేం టికెట్ రేట్స్‌ను ఏదైనా ఒక రేటుకి ఫిక్స్ చేయాలని దిల్‌రాజుగారిని కూడా కలిశాం. అదే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు ఇటీవల పేర్కొన్నారు. ఆయన నిర్ణయాన్ని మేం స్వాగతిస్తున్నాం. అలాగే సినిమాటోగ్రఫీ మినిష్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు కూడా ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాన్ని మరింత స్పష్టంగా చెప్పారు. ఆయన కూడా మేం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం. టికెట్ రేట్స్‌ను పెంచుతూ వచ్చే జీవోలను ప్రేక్షకులు సరిగ్గా గమనించరు. అదే రేట్స్ కంటిన్యూ అవుతున్నాయని భావిస్తుంటారు. ఆ ప్రభావం సినిమా కలెక్షన్స్‌పై పడుతున్నాయి. తెలుగు ఫిల్మ్ చాంబర్‌లో రీసెంట్‌గా జరిగిన మీటింగ్‌లోనూ టికెట్ రేట్స్ పెంచటం వల్లనే ఆడియెన్స్ ఇబ్బంది పడుతున్నారని అనుకున్నారు. ఇప్పుడు టికెట్ రేట్స్ పెంచబోమంటూ రేవంత్ రెడ్డిగారు తీసుకున్న నిర్ణయంతో థియేటర్స్‌కు ప్రాణం పోసినట్టయ్యింది. టికెట్ రేట్స్ పెరగకుండా ఫిక్స్‌డ్‌గా ఉంటే ఎక్కువ మంది ప్రేక్షకులు సినిమాను చూసి ఆదరిస్తారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి గారికిసినిమాటోగ్రఫీ మినిష్టర్‌గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం" అన్నారు.
ఆంధ్రప్రదేశ్ ఎగ్జిబిటర్స్ సెక్టార్ చైర్మన్ టి.ఎస్.రామ్ ప్రసాద్ మాట్లాడుతూ "రాబోయే రోజుల్లో టికెట్ రేట్స్ పెంచబోమంటూ తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రకటన వల్ల సినీ ఇండస్ట్రీకి, ప్రేక్షకులకు మంచి జరుగుతుందని భావిస్తున్నాం. బెనిఫిట్ షోస్, టికెట్ రేట్స్ పెంచటం వద్దని చెబుతున్నాం. కొందరు నిర్మాతలు సినిమాపై ఎక్కువ ఖర్చు పెట్టామని చెప్పి రేట్స్ పెంచటం జరుగుతుంది. దీని వల్ల థియేటర్స్‌కు వచ్చే జనాలు కూడా తగ్గుతున్నారు. కలెక్షన్స్‌పై ప్రభావం చూపుతోంది. తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లే ఏపీలోనూ బెనిఫిట్ షోస్ లేకుండా, టికెట్ రేట్స్ ఎక్కువగా పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళదామని అనుకుంటున్నాం. టికెట్ రేట్స్ పెంచటం వల్ల సినిమాకు వచ్చే ప్రేక్షకుడిపైనే ఆ భారం పడుతుంది. అలాంటి చర్యలు థియేటర్స్‌కు నష్టాన్ని కలిగిస్తాయే తప్ప.. లాభాన్ని కలిగించవు. ఇలాంటి చర్యలు వల్ల మీడియం బడ్జెట్ సినిమాలు కలెక్షన్స్ లేక దెబ్బ తింటున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు తీసుకున్న నిర్ణయాన్ని ఏపీలోనూ అమలు చేయాలని రిక్వెస్ట్ చేస్తాం" అన్నారు.తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ సెక్రటరీ బాల గోవింద్ రాజ్ మాట్లాడుతూ "మూడు నాలుగేళ్ల నుంచి టికెట్ రేట్స్ పెంచటం వల్ల కలిగే కన్‌ఫ్యూజన్‌ను మనం గమనిస్తూనే ఉన్నాం. ఇప్పుడు అది పీక్స్‌కి చేరుకుంది. వెయ్యి రూపాయలకు టికెట్ రేట్‌ను పెంచటం వల్ల.. అమ్మో అంత రేటా! అని ప్రేక్షకులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. దాని వల్ల ఎంతో మంది థియేటర్స్‌కు రాలేదని మేం భావిస్తున్నాం. టికెట్ రేట్స్ ఎంత ఉన్నాయనే వివరాలు సరిగ్గా తెలియక ఆడియెన్స్ సతమతమైన రోజులున్నాయని కూడా థియేటర్స్ యజమానులం మాట్లాడుకున్న సందర్భాలున్నాయి. దీనిపై ఓ నిర్ణయం తీసుకోవాలని రెండు చాంబర్స్ వాళ్ళం అనుకుంటున్నాం. టికెట్ రేట్స్‌ను ఫిక్స్‌డ్‌గా ఉండేలా చూడాలని ఇప్పుడు తెలంగాణలో నిర్ణయం తీసుకోవటం మంచి పరిణామంగా భావిస్తున్నాం. సినిమాను ఎక్కువ థియేటర్స్‌లో విడుదల చేయటం ఎలా అనే దానిపై నిర్మాతలు ఆలోచించి నిర్ణయించుకోవాలి. దీని వల్ల నిర్మాతలకు కూడా మేలు కలుగుతుందని భావిస్తున్నాం" అన్నారు.

# డెడ్ బాడీని రేప్ చేయడం నేరం కాదు..
## హైకోర్టు సంచలన తీర్పు




శాసనసభ / హైదరాబాద్ : ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ఓ కేసులో సంచలన తీర్పు వెలువరించి ప్రజలను ఆశ్చర్యపరిచింది. మృతదేహంపై అత్యాచారం చేయడం నేరం కాదని కోర్టు స్పష్టం చేసింది. మృతదేహంపై అత్యాచారం (నెక్రోఫీలియా) అత్యంత హేయమైన చర్య అయినప్పటికీ..ప్రస్తుతం చట్టంలో ఈ నేరానికి ఎలాంటి శిక్ష లేదని కోర్టు తెలిపింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ సిన్హా, జస్టిస్ బిభు దత్తా గురులతో కూడిన హైకోర్టు డివిజన్ బెంచ్ ఈ మేరకు తీర్పు వెలువరించింది.కేసు గురించి పూర్తి వివరాలు..అక్టోబర్ 18, 2018న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం గరియాబంద్‌లోని నిర్జన ప్రాంతంలో తొమ్మిదేళ్ల బాలిక మృతదేహం లభ్యమైంది. బాధిత తల్లి ఫిర్యాదు మేరకు.. నిందితులు నితిన్ యాదవ్, నీలకంఠం గణేష్ లను 2018 అక్టోబర్ 22న పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో.. నితిన్ యాదవ్ నేరాన్ని అంగీకరించాడు. బాలికను కిడ్నాప్ చేసి.. హత్య చేసినట్లు తెలిపాడు. అంతటితో ఆగకుండా ఆ బాలిక మృతదేహంపై అత్యాచారానికి ఒడిగట్టినట్లు పేర్కొన్నారు. ఈ ఘటన బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారు. వీరిని ట్రయల్ కోర్టులో ప్రవేశపెట్టారు.ఇందులో ప్రధాన నిందితుడైన నితిన్ యాదవ్‌కు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది ట్రయల్ కోర్టు. సాక్ష్యాలను దొరక్కుండా చేసినందుకు నీలకంఠం నగేష్‌కు 7 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ.. తీర్పు వెలువరించింది. బాలిక చనిపోయిన తర్వాత ఆమెపై అఘాయిత్యానికి పాల్పడి నీలకంఠం నగేష్ ను మాత్రం అత్యాచారం కేసును పరిగణలోకి తీసుకోలేదు. ఈ కేసులో నిందితుడిని నిర్దోషిగా తీర్పునిచ్చింది. దీంతో బాధిత తల్లి ఛత్తీస్‌గఢ్ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. ట్రయల్ కోర్టు తీర్పును సమర్థించింది. శవంపై అఘాయిత్యానికి పాల్పడటం నేరం కాదని చెప్పింది.

# మిషన్ భగీరథ హెడ్ ఆఫీస్ లో కాల్ సెంటర్



శాసనసభ / హైదరాబాద్ : పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాలతో ఎర్రమంజిల్ లోని మిషన్ భగీరథ హెడ్ ఆఫీస్ లో కాల్ సెంటర్ ప్రారంభించారు.సోమవారం నుంచి మిషన్ భగీరథ టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-4007 అందుబాటులోకి వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులపై ఫిర్యాదు చేసే వెసులుబాటు కల్పించారు. సూపరిండెంట్ ఇంజనీర్ నేతృత్వంలో ఐదుగురు సిబ్బందితో 24 గంటలు పనిచేయనున్న కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పగలు వచ్చే కాల్స్ ను అటెండ్ చేసి సిబ్బంది వివరాలు నమోదు చేసుకోనున్నారు. రాత్రి వచ్చే కాల్స్ రికార్డు అవుతాయని అధికారులు తెలిపారు. ప్రతి రోజు వచ్చే ఫిర్యాదులను మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి సమీక్షించనున్నారు. 24 గంటల్లో సమస్యకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని అధికారులు వివరించారు. టోల్ ఫ్రీ ద్వారా అందే ఫిర్యాదులను క్షేత్ర స్థాయికి చేరవేసి పరిష్కారానికి అవసరమైన సలహాలు సూచనలు చేయడంతో పాటు పరిష్కారం కోసం అవసరమయ్యే ఏర్పాట్లు చేయనన్నారు మిషన్ భగీరథ హెడ్ ఆఫీస్ సిబ్బంది.మంత్రిగా సీతక్క భాధ్యతలు స్వీకరించాక మిషన్ భగీరథపై ప్రత్యేక దృష్టి పెట్టారు. నిరంతర సమీక్షలతో మిషన్ భగీరథలో సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. మిషన్ భగీరథ నీటిపై ప్రజలకు విశ్వాసం కలిగించేలా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. నీటి సరఫారాలో లీకేజీలు, అవంతరాలను అరికట్టేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారు మంత్రి సీతక్క. తాగు నీటి సరఫరా సజావుగా సాగేలా చూసేందుకు గ్రామాల్లో మంచి నీటి సహాయకుల నియామకం చేపట్టారు.

# బతుకమ్మ సంస్కృతిని వెస్టర్న్ కల్చర్‌తో భ్రష్టుపట్టిస్తున్నారు



శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణలో కులమత సంప్రదాయాలు పక్కదారి పడుతున్నాయని.. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతో పాటు యోగాసనాలు ఫాలో అవ్వాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో క్రిస్మస్ వేడుకల్లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. అధిక సంఖ్యలో క్రిస్టియన్ సోదరి, సోదరిమణులు పాల్గొన్నారు. తెలంగాణలో కులమత సాంప్రదాయాలు పక్కదారి పడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. అన్ని కులమతాలకు రేవంత్ సర్కార్ పెద్దపీట వేస్తోందన్నారు. బతుకమ్మ సంస్కృతిని వెస్టర్న్ కల్చర్‌తో భ్రష్టుపట్టిస్తున్నారని మంత్రి కొండా సురేఖ మండిపడ్డారు.ఈ సందర్భంగా కొండా సురేఖ అల్లు అర్జున్ సినిమాలోని ఓ పాటను ఆలపించారు. "ఊ అంటావా మామా ఊఊ అంటావా" లాంటి పాటలను క్రిస్టియన్ పాటల్లో జోడిస్తున్నారని.. మతాలపైన విశ్వాసాలను కాపాడుకోవాలన్నారు. బతుకుమ్మ పండగను వెస్టర్నైజ్ చేశారని ఆమె మండిపడ్డారు. ఇప్పటికే బతుకమ్మ సాంప్రదాయాన్ని పాడుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరికి వారి మతంపై గౌరవ మర్యాదలు ఉండాలన్నారు. అది అవలంభించే బాధ్యత మనదేనని ఆమె సూచించారు. దయచేసి డీజే, సినిమా పాటలు సంస్కృతి, సంప్రదాయాలకు ఇక నుంచి వాడకుండా చూడాలన్నారు.అంతకు ముందు.. వరంగల్ సిటీలోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్య శారద పాల్గొన్నారు. వరంగల్ జిల్లా ప్రజలకు మంత్రి కొండా సురేఖ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మంత్రి కొండా సురేఖ సొంత నియోజకవర్గంలోని పాస్టర్లందరికీ దుస్తులు అందజేసి విందు ఏర్పాటు చేశారు. కేక్ కట్ చేసిన అనంతరం మంత్రి కొండా సురేఖ జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ తెలిపారు. ప్రతిమతంలోనూ ఉన్న గ్రంథాలలో సారాంశం ఒకటేనని.. బైబిల్ గ్రంథం కూడా అందరూ ఒకరిపై ఒకరు గౌరవ మర్యాదలతో శాంతితో ఉండాలని బోధిస్తోందని తెలిపారు. క్రిస్మస్ పర్వదినం ప్రభు నిరాడంబరమైన పరిస్థితుల్లో జన్మించి ఒక గొప్ప సందేశం ఇచ్చారని చెప్పారు. ప్రతి ఒక్కరు కులమత బీద తారతమ్యాలు లేకుండా ఐకమత్యంతో మెలగాలన్నదే ప్రభువు సందేశమని వెల్లడించారు. ఏసుప్రభు జన్మదిన సందర్భంగా ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ ప్రభువును ప్రార్థిస్తున్నామని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

# అందుకే అల్లు అర్జున్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారు

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే అల్లు అర్జున్ వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరపైకి తీసుకొచ్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనకు తెరలేపారని ఆరోపించారు. ప్రతిపక్షాలపై అటాక్ చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆమె పిచ్చాపాటిగా మాట్లాడారు.ప్రజల కోసం కాకుండా కొందరి కోసమే ఈ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వం పేదల కోసం కాకుండా పెద్దల కోసం నడుస్తోందన్నారు. తాము ఊరూరా తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్ఠిస్తామన్నారు. గురుకులాల్లో చనిపోయిన విద్యార్థులకు రూ.25 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయ కక్షలతో కేసులు సరికాదన్నారు. ఉమ్మడి పాలకుల కంటే ఇప్పుడే ఎక్కువ నిర్బంధం కనిపిస్తోందన్నారు.రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని... బీజేపీ ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. ఇక్కడ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసే పని చేస్తున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ దానిని బీజేపీ నడిపిస్తోందని వ్యాఖ్యానించారు. కేటీఆర్‌పై కేసు నమోదు చేయడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని మరోసారి రుజువయిందన్నారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ పెద్దలను కలిసిన తర్వాతే కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.మొదట సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ పెద్దలను కలిశారని, ఆ తర్వాత గవర్నర్ కేసు నమోదుకు అనుమతి ఇచ్చారని వెల్లడించారు. ఏసీబీ కేసు నమోదు చేసిన మరునాడే ఈడీ కేసు నమోదు చేసిందన్నారు. దీనిని బట్టి చూస్తే ఆ రెండు పార్టీలు కలిసే పని చేస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలని బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రజల పక్షాన పోరాడుతున్నందునే కేటీఆర్‌ను టార్గెట్ చేశారని ఆరోపించారు.మంచి పనులు చేస్తామంటే కేసీఆర్ ఈ ప్రభుత్వానికి ఎన్నో సలహాలు ఇచ్చేవారన్నారు. తెలంగాణలో పది శాతం కమీషన్ ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. మేఘా కృష్ణారెడ్డి వంటి సంస్థలకు వేల కోట్ల రూపాయలు చెల్లిస్తున్న ప్రభుత్వం పేదల సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు మాత్రం నిధులు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. రుణమాఫీ కాకపోవడంతో చాలామంది రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణను ప్రపంచ బ్యాంకుకు తాకట్టు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంకు చీకటి చరిత్ర కారణంగా ఆ బ్యాంకును కేసీఆర్ పదేళ్లు దూరం పెట్టారన్నారు. కాంగ్రెస్ తీసుకొస్తున్న 'భూ భారతి'తో భద్రత ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 'భూ భారతి' ఒక తిరోగమన చర్య అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తోందని, తాము దీనిని అడ్డుకుంటామని కవిత అన్నారు. గ్రామగ్రామాన తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్ఠిస్తామన్నారు. కేంద్రం నుంచి నిధులు వస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చెబుతోందని, కానీ కేంద్రం నుంచి వచ్చిన నిధులు ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. మహాలక్ష్మి కింద ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.30 వేలు బాకీ పడిందన్నారు. తాను కేవలం జగిత్యాలకే పరిమితం కాబోనని... రాష్ట్రవ్యాప్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతానన్నారు. తెలంగాణ జాగృతి, బీఆర్ఎస్ కలిసే పని చేస్తాయన్నారు.

( మొదటి పేజీ తరువాయి )

# డిసెంబరు 30న తెలంగాణ మంత్రివర్గ సమావేశం

ఈ డిసెంబర్ 30న తెలంగాణ మంత్రివర్గం సమావేశం కానుంది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. భూమి లేని నిరుపేదలకు నగదు బదిలీపై, యాదగిరిగుట్ట ఆలయ బోర్డుపై కేబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.స్వయం సహాయక బృందాలకు శుభవార్త స్వయం సహాయక బృందాలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారి కోసం తొలి విడతలో 231 ఎకరాల్లో విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు సీఎస్ శాంతికుమారి వెల్లడించారు. స్వయం సహాయక బృందాలకు ఉపాధి కల్పన, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ఎలక్ట్రికల్ బస్సులు ఇవ్వడంపై సీఎస్ ఈరోజు సమీక్ష నిర్వహించారు. తెలంగాణలోని ఐదు జిల్లాల్లో 231 ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు ఆలయ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు.

# అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసుల నోటీసులు

ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్‌కు హైదరాబాద్‌లోని చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు.ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నెల 4న పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందారు. ఆమె తనయుడు సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ కేసులో పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. హైకోర్టు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ప్రస్తుతం ఆయన మధ్యంతర బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు నోటీసులు జారీ చేశారు. అల్లు అర్జున్ మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని కూడా పోలీసులు కోర్టును ఆశ్రయించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది

పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి మృతి చెందారు. ఆమె తనయుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈరోజు శ్రీతేజ్‌ను మంత్రి పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... సంధ్య థియేటర్ ఘటనపై రాజకీయం చేయడం సరికాదన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారన్నారు.సినిమా పరిశ్రమకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అల్లు అర్జున్ ఇంటిపై నిన్న విద్యార్థి జేఏసీ నేతలు చేసిన దాడిని మంత్రి ఖండించారు. అల్లు అర్జున్ ఇంటిపై జేఏసీ నేతల దాడి సరికాదన్నారు. ఇళ్ల మీద దాడులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అల్లు అర్జున్ మామకు ఫోన్ చేశా... కూర్చొని మాట్లాడదామని చెప్పాను: టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

ఈ విషయం తెలుసుకున్న మహేశ్ కుమార్ గౌడ్ ఆయనకు ఫోన్ చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ... అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి వచ్చినప్పుడు తాను మీడియా సమావేశంలో ఉన్నానని, దీంతో మున్షీని కలిసి వెళ్లిపోయినట్లు చెప్పారు. దీపాదాస్ మున్షీతో చంద్రశేఖర్ రెడ్డికి పెద్దగా పరిచయం లేదని, దీంతో తొందరగా మాట్లాడి వెళ్లిపోయారన్నారు. దీంతో తాను ఫోన్ చేశానని, కూర్చొని మాట్లాడుకుందామని చెప్పానన్నారు.

# ప్రశ్నిస్తే చాలు రేవంత్ రెడ్డి పగబడుతున్నారు

ఈ ప్రభుత్వం క్రిస్మస్ కానుకలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు.అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడినవన్నీ అబద్ధాలేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడిగిన వాళ్ళను బెదరగొడుతున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో క్రైమ్ రేటు 41 శాతం పెరిగిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి సీఎంగా... హోంమంత్రిగా ఫెయిల్ అయ్యాడన్నారు. ఏడాదిలో తొమ్మిది మతకల్లోలాలు చోటు చేసుకున్నాయన్నారు.ఆరు గ్యారెంటీలపై చేతులెత్తేశారని ధ్వజమెత్తారు. నమ్మి ఓటేసిన ప్రజలకు గాడిద గుడ్డు మిగిల్చాడని ఎద్దేవా చేశారు. ఏడాది పాలనలో కొత్త పథకాలు ఇవ్వకపోగా... బీఆర్ఎస్ హయాంలో ఉన్న పథకాలను కూడా బంద్ చేశారన్నారు. రైతు బంధు ఎప్పుడు ఇస్తావని అడిగితే... రెండు గంటల పాటు చెత్త ఉపన్యాసం ఇచ్చారని విమర్శించారు. కౌలు రైతులను కూడా మోసం చేశారని ఆరోపించారు. ఎలాంటి కోతలు లేకుండా ప్రతి కూలీకి రైతు బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కరోనా సమయంలో కూడా కేసీఆర్ రైతుబంధును ఆపలేదని గుర్తు చేశారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ అయిందని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని సవాల్ చేశారు. మెదక్ జిల్లాలో ఒకేరోజు ముగ్గురు రైతులు, ఏడాది కాంగ్రెస్ పాలనలో వందలాది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. కానీ ముఖ్యమంత్రి ఏ ముఖం పెట్టుకొని సిగ్గులేకుండా మెదక్ వస్తున్నారని నిలదీశారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకున్నారని, వడ్లు కూడా కొనలేని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు.

# ఆసుపత్రిలో శ్రీతేజ్ బిల్లులు ఎవరు కడుతున్నారు?... తండ్రి చెప్పిన సమాధానం ఇదే!

ఎప్పట్లోగా కోలుకుంటాడనేది డాక్టర్లు కూడా కచ్చితంగా చెప్పలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడికి స్పృహ వస్తేనే కోలుకునే అవకాశాలు ఉంటాయని, తాము శక్తిమేర వైద్యం చేస్తున్నామని డాక్టర్లు చెబుతున్నారని ఆయన వివరించారు.ఇక, ఆసుపత్రి నుంచి తమను బయటికి రానివ్వకుండా, ఎవరితో మాట్లాడకుండా అల్లు అర్జున్ టీమ్ మొత్తం మోహరించి ఉందంటూ వస్తున్న కథనాలు అవాస్తవం అని శ్రీతేజ్ తండ్రి కొట్టిపారేశారు. అల్లు అర్జున్ టీమ్ తమకు అండగా నిలుస్తోందని చెప్పారు. తన బిడ్డను ఆసుపత్రిలో చేర్చిన రెండో రోజు నుంచే అల్లు అర్జున్ బృందం మద్దతుగా నిలిచిందని తెలిపారు.అల్లు అర్జున్ తరఫు నుంచి మాకు రూ.10 లక్షలు అందాయి. మిగతా రూ.15 లక్షలు త్వరలోనే సర్దుబాటు చేస్తామని చెప్పారు. మా అబ్బాయిని ఆసుపత్రిలో చేర్చిన మొదట్లో రూ.50 వేలు బిల్లు కట్టాను. అప్పట్నించి మిగతా బిల్లులన్నీ అల్లు అర్జున్ టీమ్ కడుతోంది.కోమటిరెడ్డి సార్ వాళ్ల ఫౌండేషన్ నుంచి రూ.25 లక్షల చెక్ ఇచ్చారు. బాలుడి చికిత్సకు అవసరమైతే అమెరికా నుంచి అత్యాధునిక వైద్య పరికరాలు తెప్పించాలని, అందుకు అయ్యే ఖర్చు భరిస్తానని కోమటిరెడ్డి సార్ చెప్పారు.అల్లు అర్జున్ సార్ పై కేసును వెనక్కి తీసుకుంటానని నేను చేసిన ప్రకటన వెనుక ఎవరి ఒత్తిడి లేదు. నా బిడ్డ ఆసుపత్రిలో చేరిన రెండో రోజు నుంచే అల్లు అర్జున్ సార్ వాళ్ల టీమ్ మాకు సపోర్ట్ గా నిలిచింది.